24-11-73

PUBLISHED SIMULTANEOUSLY FROM MADRAS & VIJAYAWADA

ఆంధ్రపత్రిక

THE ANDHRA PATRIKA

Regd. No. 1118

FOUNDER: DESODHARAKA K.NAGESWARA RAO

ఆదివారం
24—11—73

సంపుటం: 67
సంచిక: 226

పేజీలు: 4 వెల 16 పైసలు
(విజయవాడలో 21 పైసలు)

ఆంధ్ర సచిత్ర వార పత్రిక
చందాదారులకు
రూ. రూ.
సంవత్సర చందా 26-00 31-20
అర్ధ సంవత్సరం 13-00 15-60
3 మాసములు 6-50 7-80

ప్రముఖ మాస పత్రిక
భారతి
ప్రతినెల తప్పక చదవండి

304158

నిత్యావసర వస్తువుల ధరలు, పంపిణీ ఏర్పాట్లు: రాష్ట్రపతి వి.వి. గిరిసూచన

న్యూఢిల్లీ, నవంబరు 23: సమర్థమైన ధరల కంట్రోలులో అత్యవసర వస్తువులు పంపిణీకి నిజాయితీపరులైన స్త్రీ పురుషులతో కూడిన వాడకందార్ల, నిఘా సంఘాల ప్రమేయాన్ని రాష్ట్రపతి శ్రీ వి. వి. గిరి సూచించారు.

ప్రజల అవసరాలను తీర్చవలసిన ప్రాథమిక బాధ్యత ప్రభుత్వందే అయినా అతిశయించి చెప్పుడుంద్యారాగాని లేదా, ఆశాంతిని, ఆందోళనలను రెచ్చగొట్టడం ద్వారాగాని పరిస్థితి దుర్వినియోగం గాకుండా చూడవలసిన బాధ్యత రాజకీయ పక్షాలపైన కూడా వుంది అని ఆయన అన్నారు.

రెండు రోజులపాటు జరిగే గవర్నర్ల సమావేశానికి ప్రారంభోత్సవం చేస్తూ ప్రభుత్వ నిర్వహణలో ఒక రాష్ట్రంలో గవర్నరు, మంత్రిమండలిమధ్య స్ఫూర్తి లేదని, పైగా ఉభయులు కలసి మెలసి సమన్వయంగా పరస్పర విశ్వాసంతో పని చేయవలసి వుంటుందని రాష్ట్రపతి అన్నారు.

రాజ్యాంగంక్రింద గవర్నర్లపాత్ర, విధులను గూర్చి పరిశీలించిన గవర్నర్ల సంఘం పార మెంటరీ విధానము పారాంశము బాధ్యతయుత ప్రభుత్వం అని ఉద్ఘాటించారని రాష్ట్రపతి చెప్పారు. రాజ్యాంగం కార్య నిర్వహణ అధికారాన్ని గవర్నరుకు ఇస్తున్నప్పటికీ వాస్తవంలోను, శాసనరీత్యా శాసనసభకు బాధ్యులైన మంత్రిమండలి నిర్వహిస్తున్నది. ఇతరములతోబాటు ఈ బాధ్యత వాస్తవము అయ్యేట్లు చూడవలసిన విధి రాజ్యాధిపతి అయిన గవర్నరుపైన వుంది అని ఆయన అన్నారు.

చర్చనీయాంశములలో ఒకటిగా వున్న రాష్ట్రపతిపాలన క్రిందవున్న రాష్ట్రాలలో గవర్నర్ల పాత్ర గూర్చి ప్రస్తావించి రాజ్యాంగ వైఫల్యంగూర్చి నివేదిక పంపవలసిన పరిస్థితులు, షరతులు నిర్దిష్టమైన నిర్వచనకు సాధ్యం కాకుండా వుండివుండవచ్చని రాష్ట్రపతి చెప్పారు. ఏ రాష్ట్రంలోనైనా రాష్ట్రపతిపాలన విధింపు తుది నిర్ణయం బాధ్యత రాష్ట్రపతిపైననే అంటే కేంద్ర ప్రభుత్వంపైననేవుందని అన్నారు.

ఆర్థిక సమస్యలు గూర్చి ప్రస్తావించి, ప్రస్తుతం దేశం తీవ్రమైన, క్లిష్ట పరిస్థితిని ఎదుర్కొంటున్నదని రాష్ట్రపతి అన్నారు. ప్రజలు ఎదుర్కొంటున్న కష్టాలు ముఖ్యంగా బలహీనవర్గాలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను వెంటనే తీర్చవలసిన అవసరం వుందని ఆయన అన్నారు.

అత్యవసర వస్తువుల ధరలు పెరుగుతూ ప్రస్తుతము ఏర్పడిన కష్ట సమయంలో లభ్యమైన వస్తువులను ప్రభుత్వం న్యాయంగా పంపిణీ చేయడంలో ప్రభుత్వంతో ప్రజల సహకారము ప్రధానమైన లంకమని, బ్లాక్ మార్కెటింగ్, నిల్వ చేయడం, కల్తీ, లాభాపేక్షతో సరకులను బిగపట్టడం లాంటి చర్యలకు బాధ్యులైన వారిని పట్టుకొని, శిక్షించాలని రాష్ట్రపతి అన్నారు.

సమర్థవంతమైన ధర కంట్రోలులో అత్యవసర వస్తువుల పంపిణీలో నిజాయితీ పరులైన స్త్రీ పురుషులతో కూడిన నిఘా సంఘాల ఏర్పాటును రాష్ట్రపతి సూచించారు.

ప్రజల అవసరాలను తీర్చవలసిన బాధ్యత ప్రభుత్వానిదే అయినప్పటికీ, అతిశయించి చెప్పి, ఆశాంతిని, ఆందోళనలను రెచ్చగొట్టే పరిస్థితిని దుర్వినియోగం చేయకుండా వుండవలసిన సమాన బాధ్యత రాజకీయ పక్షాలపైన కూడా వున్నదని ఆయన చెప్పారు.



కార్పొరేషన్‌ను 2½ కోట్ల మేరకు దగా చేసే కుట్ర

అసిస్టెంటు ఇంజనీరు జామీనుదరఖాస్తు కొట్టివేస్తూ న్యాయమూర్తి వెల్లడి

మదరాసు, నవంబరు 23: కార్పొరేషను సొమ్మును రెండున్నర కోట్ల వరకూ కైంకర్యం చేయటానికి జరిగిన కుట్రలో భాగస్వామి అని ఆరోపింపబడిన నానిని జామీనుపై విడుదల చేయటం తగదని మద్రాసు హైకోర్టులో న్యాయమూర్తి శ్రీ బి. ఎస్. సోమసుందరం అభిప్రాయపడ్డారు.

ఆ రీత్యా కార్పొరేషన్ విద్యుచ్ఛక్తి శాఖలో అసిస్టెంటు ఇంజినీరు కె. నారాయణన్ పెట్టుకొన్న జామీనుపై విడుదల అర్జీని న్యాయమూర్తి కొట్టివేశారు.

న్యాయమూర్తి ఈ నిర్ణయం చేస్తూ నిఘా, అవినీతి నిరోధకశాఖ దాఖలు చేసిన ఎస్. ఐ. ఆర్. లోని అంశాలను ఉదహరిస్తూ తొలుత పేర్కొన్న అభిప్రాయం వెల్లడించారు.

శ్రీ నారాయణన్ మరి కొంతమంది ఈ కుట్రలో భాగస్వాములుగా పేర్కొనబడినారనీ, దర్యాప్తు జరుగుతూ వున్నదనీ న్యాయమూర్తి అన్నారు.

20 వేలతో సూపర్వయిజర్ లొంగుబాటు

ఇది ఇట్లావుండగా ఈ మధ్యన పట్టణ కుంభకోణం సందర్భంలో నిఘా విభాగంచే వెదుకబడుతున్న మరొక కాంట్రాక్టర్ పుట్టగుణ నిన్న 20 వేల రూపాయలతో నిఘా విభాగానికి లొంగిపోయాడు. ఆయన విద్యుచ్ఛక్తి శాఖలో సూపర్‌వైజర్.

ఈయనకాక ఇంకా ఇద్దరినికూడా నిన్న నిర్బంధించటం జరిగింది. దీనితో ఇప్పటిక అరెస్టు అరెస్టు అయినవారి సంఖ్య మొత్తం 10 అయింది.

తప్పులు దిద్దుకో యత్నిస్తామని లోక్‌సభలో విమర్శలకు ప్రధాని జవాబు

న్యూఢిల్లీ, నవంబరు 23: ఇందిరాగాంధి ఆశ' అని ప్రధాని అన్నారు.

ప్రభుత్వంపై ప్రతిపక్షాలు ప్రతిపాదించిన అవిశ్వాస తీర్మానాన్ని లోక్‌సభ గతరాత్రి 247—53 ఓట్ల తేడాతో తిరస్కరించింది.

అవిశ్వాస తీర్మానంపై జరిగిన చర్చలో పాల్గొంటూ ప్రధాని శ్రీమతి గాంధి, ఆమె సీనియర్ సహచరులు శ్రీ జగ్‌జీవన్‌రాం, శ్రీ చవాన్ ప్రతిపక్షాల పద్ధతులనూ, నిత్య గడలనూ నిశితంగా విమర్శించారు. ఇప్పటి ఆర్థిక సంక్లిష్టత నుండి దేశాన్ని పురోగమించేందుకు ప్రభుత్వం కృతనిశ్చయంతో వుందని వారు ప్రకటించారు.

శ్రీమతి గాంధి తమ ప్రసంగంలో, కాంగ్రెస్ పార్టీ విధానాలనూ, కార్యక్రమాలనూ ప్రజలు ఆమోదించారనీ, ఈ విధాన కార్యక్రమాల నుండి పార్టీ ఒక అంగుళమైనా అటూ యిటూ కదలలేదనీ అన్నారు. నిర్ణయాలు తీసుకోవటంలో పార్టీ తటపటాయించటమన్న ప్రశ్న లేనే లేదని ఆమె అన్నారు.

ప్రజాస్వామ్యంలో వెనుకటికీ తీర్పును ఆమోదించవలసిన బాధ్యత మైనారిటీకి వుందన్న విషయాన్ని ప్రతిపక్షాలు గుర్తుంచుకోవాలని ప్రధాని కోరారు.

'ఒక సభ్యుడు చెప్పినట్టు ప్రభుత్వ నౌక తగినంత వేగంగా పోకపోతుంటే మనం దాని వేగాన్ని హెచ్చించటమూ లేక దాన్ని ముంచి వేయటమూ అన్నది ప్రశ్న. దీనికి సమాధానం చెప్పాలి. దురదృష్టవశాత్తు స్థితమవుతి వౌకను ముంచి వేయాలని ప్రయత్నం చేస్తున్నారు. సాగర గర్భం నుండి మరో నౌక పైకి తేలుతుందనీ, లేక ఆకాశం నుండి దిగి వస్తుందనీ వారి లోపాలు కారణం కావచ్చు. అయితే నేను విన్నానని ఆమె చెప్పారు.

ప్రతిపక్షాల అవిశ్వాస తీర్మానానికి రాజకీయ లక్ష్యం కారణమనీ, వారు ఈ సమయంలో ఈ తీర్మానాన్ని తీసుకురావడం చాల అనుమానాలు కలిగిస్తున్నదనీ ప్రధాని అన్నారు.

ప్రతిపక్షాల వారు బాధ్యతారాహిత్యమైన ఆరోపణలు చేస్తూ కాంగ్రెస్ వారిని అపప్రధపాలు చేసే దుష్ప్రచారాలకు పూనుకుంటున్నారనీ, కొంత దుష్ఫలితం అటువంటి ప్రచారంద్వారా అనే ఆశతో దుష్మెత్తి పోసే ప్రయత్నం చేస్తున్నారని ప్రధాని అన్నారు. కొంత దుష్ఫలితం అతుక్కున్నా తాము చెయ్యగలిగింది లేదనీ, వాస్తవాలు మారవనీ అంటూ ప్రధాని మంత్రి ఈ సందర్భంగా మారుతి కారు ఉదంతాన్ని ప్రస్తావించారు. ఈ వ్యవహారంలో ఎవరికీ ఏమీ అన్యాయం జరుగలేదనీ, ఏ నిబంధన ఉల్లంఘించబడలేదనీ ఆమె అన్నారు. మంత్రులకు జరుగుతున్న భద్రత ఏర్పాట్లపై ప్రతిపక్షాల విమర్శను ప్రస్తావించి శ్రీమతి గాంధి 'ఈ భద్రత ఏర్పాట్లలో నమ్మకం లేని వారిలో నేనొకరిని. వీటికి వ్యతిరేకంగా నేను పోరాడని రోజు లేదు. భద్రత వుందో లేదో నేనూ నా సహచరులం ప్రజలకు సదా అతి సన్నిహితంగానే వున్నాం. నేనే నిన్నటి పర్యటనకు వెళ్ళినా ప్రజలు నాకు అతి చేరువగా వస్తూనే వున్నారు. ప్రజలను మేము మా విశ్వాసంలోకి తీసుకున్నాం. వారు తమ విశ్వాసాన్ని మాకిస్తున్నారు. వారిని వారి కష్టాలన్నిటి నుండి రక్షించలేకపోవచ్చు. అందుకు మా అదుపులో లేని విషయాలు, మా వైఫల్యాలు, లేక ఆకాశం నుండి దిగి వస్తుందనీ వారి ప్రజల ముందుకు వెళ్ళి, నా తప్పిదాలు అంగీకరిస్తున్నాను. ఇంత పెద్ద దేశాన్ని తప్పుంటూ కొనకుండా ఎవరూ నడిపించజాలరు. మనం చేయకుండా వున్నంత వరకూ తప్పులు చేస్తూనే వుంటాం. అయితే మేము వాటిని సర్దుకునే ప్రయత్నం చేస్తాం. కప్పి పుచ్చటానికి ప్రయత్నించం' అని ప్రధాని అన్నారు.

విదేశాల్లో తమకు పెద్ద పెద్ద భవనాలు, ఎస్టేట్లు, బ్యాంకు లకవుంట్లు వున్నాయని చెప్పి ప్రతిపక్షాలు చేస్తున్న ప్రచారాన్ని ప్రధాని ఖండించారు.

రక్షణమంత్రి శ్రీ జగ్‌జీవన్‌రాం తమ ప్రసంగంలో, 'ఎవరు ఏమన్నా దేశానికి నేనూ చేయగలిగింది కాంగ్రెస్ మాత్రమే నన్న విషయం ప్రజానీకానికి తెలుసు' అని అన్నారు. కాంగ్రెస్‌కూ, ప్రజలకూ మధ్య అనుసంధానం అన్నది లేకపోతే దేశం ఈనాడు మరింత అధ్వాన్న దశలో వుండేదని ఆయన అన్నారు. కాంగ్రెసేతర మిశ్రమ మంత్రివర్గాలు గతంలో దేశాన్ని ఏమాత్రం ఉద్ధరించింది ప్రజలు మరచిపోలేదని ఆయన అన్నారు. ప్రతిపక్షాలు ప్రజలలో విస్వాసాన్ని వ్యాపింప చేయటానికి చేస్తున్న ప్రయత్నాలను ఆర్థికమంత్రి జనవరి నిశితంగా ఖండించారు. ప్రతిపక్షాలు ప్రజలకు ప్రత్యామ్నాయ విధాన కార్యక్రమాలు ఏవి. నా యివ్వగలవా అని ఆయన నవాలు చేశారు. ఉత్పత్తిని పెంచి అత్యవసర వస్తువుల, కొరతను తగ్గించటానికి ప్రభుత్వం కృత నిశ్చయంతో వుందని ఆయన అన్నారు.

అవిశ్వాస తీర్మానంపై చర్చ ప్రారంభించిన సి. పి. ఎం. సభ్యుడు శ్రీ జ్యోతిర్మయ్ బాసు తమ సమాధానంలో, ఈ తీర్మానానికి శ్రీ బెజ్జేవ్ రాకకూ మధ్య సంబంధం వుందనీ, సోవియట్ నాయకుని రాక సందర్భంగా ప్రభుత్వాన్ని అపప్రధపాలు చేయటమే తీర్మాన లక్ష్యమనీ జరుగుతున్న ప్రచారంలో నిజం లేదని అన్నారు.

అంతకుముందు జరిగిన చర్చలో పాల్గొన్న శ్రీ చంద్రజిత్ యాదవ్ (కాం) ప్రతిపక్షాల వారు ఆకారణంగా ప్రభుత్వాన్ని, ప్రధానిని అపప్రధపాలు చేయటానికి ప్రయత్నిస్తున్నారని అన్నారు.

శ్రీ ఎన్. అహ్మద్ (ఇండి) ప్రభుత్వం ప్రజల కిచ్చిన వాగ్దానాలను నెరవేర్చటంలో విఫలమైనా, ప్రతిపక్షాలు పైతం ప్రజల ఆశలను నమ్ము చేశాయని అన్నారు.

నక్సలైట్ ఇబ్బందుల నుండి బయటపడటానికి ఏదో ఒకరకం జాతీయ ప్రభుత్వం అవసరమని డా. కార్తికేయన్ సూచించారు. ధరలు, నిరుద్యోగం పెరిగిపోతున్నందుకు ఆయన అన్నారు. కాంగ్రెసేతర మిశ్రమ మంత్రివర్గాలు గతంలో దేశాన్ని ఏమాత్రం ఉద్ధరించింది ప్రజలు మరచిపోలేదని ఆయన అన్నారు. ప్రతిపక్షాలు ప్రజలలో విస్వాసాన్ని వ్యాపింప చేయటానికి చేస్తున్న ప్రయత్నాలను ఆర్థికమంత్రి జనవరి నిశితంగా ఖండించారు. ప్రతిపక్షాలు ప్రజలకు ప్రత్యామ్నాయ విధాన కార్యక్రమాలు ఏవి. నా యివ్వగలవా అని ఆయన సవాలు చేశారు. ఉత్పత్తిని పెంచి అత్యవసర వస్తువుల, కొరతను తగ్గించటానికి ప్రభుత్వం కృత నిశ్చయంతో వుందని ఆయన అన్నారు.

అవిశ్వాస తీర్మానంపై చర్చ ప్రారంభించిన సి. పి. ఎం. సభ్యుడు శ్రీ జ్యోతిర్మయ్ బాసు తమ సమాధానంలో, ఈ తీర్మానానికీ శ్రీ బెజ్జేవ్ రాకకూ మధ్య సంబంధం వుందనీ, సోవియట్ నాయకుని రాక సందర్భంగా ప్రభుత్వాన్ని అపప్రధపాలు చేయటమే తీర్మాన లక్ష్యమనీ జరుగుతున్న ప్రచారంలో నిజం లేదని అన్నారు.

అంతకుముందు జరిగిన చర్చలో పాల్గొన్న శ్రీ చంద్రజిత్ యాదవ్ (కాం) ప్రతిపక్షాల వారు ఆకారణంగా ప్రభుత్వాన్ని, ప్రధానిని అపప్రధపాలు చేయటానికి ప్రయత్నిస్తున్నారని అన్నారు.

శ్రీ ఎన్. అహ్మద్ (ఇండి) ప్రభుత్వం ప్రజల కిచ్చిన వాగ్దానాలను నెరవేర్చటంలో విఫలమైనా, ప్రతిపక్షాలు పైతం ప్రజల ఆశలను నమ్ము చేశాయని అన్నారు.

(సమాప్తం)

ప్రధాని కాన్సర్‌తో క్షీణిస్తున్నట్లు ప్రచారం

న్యూఢిల్లీ, నవంబరు 23: తాను కాన్సరు వ్యాధితో క్షీణిస్తున్నట్లు ఒక రాజకీయ పక్షం కార్యకర్తలు ప్రచారం చేస్తున్నట్లు ప్రధాని శ్రీమతిగాంధి నిన్న లోక్‌సభలో చెప్పారు.

ప్రతిపక్షాల అవిశ్వాసతీర్మానం చర్చలో జోక్యం చేసుకుంటూ శ్రీమతి గాంధి ఈ విషయం చెప్పారు. ఈ విషయం గురించి తనకు అనేకమంది నుంచి సమాచారం తులు చెప్పారని ఆమె అన్నారు.

తరాజకీయ పక్షం కార్యకర్తలు ఈవదంతులను గ్రామాలలో ప్రచారం చేస్తున్నారని తాను విన్నానని ఆమె చెప్పారు.

అమెరికా ప్రతిచర్య ఐరోపాకే నష్టం: యమానీ ఉద్ఘాటన

కోపెన్‌హాగన్, నవంబరు 23: అరబ్ నూనె దిగ్బంధమునకు అమెరికా ప్రతీకార చర్య తీసుకున్నట్టయితే యూరోప్ నష్టపడుతుందని సౌదీ అరేబియా పెట్రోలియం మంత్రి హెచ్చరించారు.

అరబ్‌లు ప్రస్తుతపు 25 శాతమునకు బదులు 80 శాతం నూనె ఉత్పత్తిని తగ్గించగలరని కూడా షేక్ అహ్మద్ జకీయమానీ ఒక టెలివిజన్ గోష్ లో అన్నారు.

అందువలన అరబ్‌లకు నూనె నుండి ఆదాయం తగ్గదని నష్టమే, డిమాండు సిద్ధాంతము ననుసరించి ధర పెరిగి నష్టం భర్తీ కాగలదని ఆయన అన్నారు.

అమెరికా సైనిక చర్యకు కుదిరితే ఏమి చేస్తారని ఒకరు అడుగగా అరబ్‌లు అమెరికా నూనె బావులను తక్షణం ప్రేల్చివేయగలరని, వాని నుమ్మతులకు సంవత్సరాలు పీసుకుంటుందని షేక్ అహ్మద్ చెప్పారు.

అరబ్ ప్రాంతం నుండి ఇస్రాయిలీలు తొలగటం ప్రారంభిస్తే అరబ్‌లు ఇస్రాయిలీల ఉపసంహరణకు అనుగుణముగా తమ నూనె ఉత్పత్తిని అధికం చేయగలరని ఆయన అన్నారు.

కువైట్ విదేశ వ్యవహారాల మంత్రిత్వశాఖ అమెరికన్ రాయబారిని పిలిపించి శ్రీ కిస్సింజర్ వాషింగ్టన్ నుండి అరబ్ నూనె, అరబ్ దిగ్బంధంపై చేసిన ప్రకటనలకు వివరణలు అడిగింది.

రాయబారి విదేశ మంత్రిత్వశాఖలో అండర్ సెక్రటరిని కలుసుకున్నట్టు, ఆయన శ్రీ కిస్సింజర్ ప్రకటనల పైన వివరణలు కోరినట్టు రేడియో ప్రకటించింది.

శ్రీ కిస్సింజరు ప్రకటనలలో అరబ్ నూనె దిగ్బంధము కొనసాగితే అమెరికా ప్రతిచర్యలు తీసుకోవలసి వస్తుందనే హెచ్చరిక కూడా వుంది. ఈ ప్రకటనను అరబ్ పత్రికలు పరాక శీర్షికలలో ప్రచురించాయి.

ఇది ఇలా వుండగా ఇరాన్ చక్రవర్తి ఇటీవలి అరబ్— ఇస్రాయిల్ యుద్ధ సమయంలో విధించిన నూనెపై నిర్బంధాలను తొలగించాలని అరబ్ రాజ్యాలను కోరారు.

యుద్ధ సమయంలో నూనె ఎత్తును జయప్రదంగా ఉపయోగించారని దూరని శాంతి సమయంలో కూడా మరొక విధంగా ఉపయోగించుకోవచ్చని ఆయన ఒక టెలివిజన్ పత్రికకు చెప్పారు.

శాంతియుత పరిష్కారం కోసం యుద్ధ నిరమణకు అంగీకరించినప్పుడు నూనె పైన నిర్బంధాలు, ఉత్పత్తి తగ్గింపు ఎందుకని ఇరాన్ చక్రవర్తి అరబ్ రాజ్యాలను ప్రశ్నించారు. ప్రపంచాన్ని ఇరకాటంలో పెట్టటానికి ఎందుకు చూస్తున్నారని ఉత్పత్తిని 20శాతం వరకు తగ్గించే అవసరం ఎందుకు ఏర్పడిందనీ ఆయన అడిగారు.

రాయబారాలు విఫలం అయితే అప్పుడు అరబ్‌లు నూనెతో సహా తమ సర్వఅస్త్రశస్త్రాలను ఉపయోగించవచ్చని ఇరాన్ రాజు అన్నారు.

పశ్చిమాసియా యుద్ధం కొనసాగితే ఇరాన్ అరబ్ రాజ్యాలకు బలపరచటకు సిద్ధంగా వున్నదని తాను చెప్పినట్టు వచ్చిన వార్తను ఇరాన్ చక్రవర్తి ఖండించారు.



"పోనిలే నన మంత్రులు, మాజీ మంత్రుల ఢిల్లీ రాకపోకలకు ఆటంకం ఏదీ లేదన్న మాట!"

ముద్రణ యంత్రాల ఉత్పత్తి లైసెన్సులవినియోగం: సుబ్రహ్మణ్యం హెచ్చరిక

న్యూఢిల్లీ, నవంబర్ 23: ముద్రణ యంత్ర సామగ్రి ఉత్పత్తి చెయ్యడానికి లైసెన్సులు పొందివున్న కంపెనీలు తమ కర్తవ్యాన్ని నిర్వహించక పోయినట్లయితే ప్రభుత్వం ఆ లైసెన్సులు రద్దుచేసి కొత్తవారికి యివ్వవచ్చునని పారిశ్రామికాభివృద్ధి శాఖామంత్రి శ్రీ పి. సుబ్రహ్మణ్యం నేడిక్కడ హెచ్చరించారు.

అఖిలభారత ముద్రాపకుల సమావేశము ఆయన ప్రారంభోత్సవం జరుపుతూ లైసెన్సులు, అనుమతి పత్రాలు యివ్వబడిన సంస్థలు అదనపు ఉత్పత్తి ఏర్పాట్లు చెయ్యడంలో చాలా చాలా విలంబన చేస్తున్నాయని అన్నారు. 27 కోట్ల రూపాయల మేరకు అదనపు ఉత్పత్తికి లైసెన్సులు యివ్వబడ్డాయనీ, ఇది వినియోగించబడక పోయినట్లయితే దిగుమతులను చాలా అగ్గించవలసి వుంటుందని ఆయన హెచ్చరించారు,

అధునిక యంత్రసామగ్రి దిగుమతి చేసుకోడానికి అనుమతించడం ద్వారా చిన్న, మధ్య రకం వార్తాపత్రికలకు సహాయం చెయ్యడం తమ లక్ష్యమని ప్రభుత్వం ప్రకటించినప్పటికీ విశేషమారక ద్రవ్య సౌజన్యాన్ని అవి వినియోగించుకోలేక పోయాయన్నారు చాలామంది ముద్రాపకులు ప్రభుత్వం ఉదారంగా చిన్న దిగుమతి సదుపాయాలను వినియోగించుకుంటలేకపోయారన్నారు.

విద్యుత్ కలవారి సంఖ్య 1980 కి 25 కోట్లకు పెరుగుతుందని, ఒక్కరికి ఒక్కటేకి వారా పత్రిక ప్రచురించాలన్నా 1000 రోటరీ యంత్రాలు రోజల్లా ముద్రించినా అవసరమైనన్ని ప్రతులు సిద్ధంకావని ఆయన అన్నారు.

అక్రమాలు చేస్తే రక్షణ నిబంధనల కిందచర్య: పెట్రోలు విక్రేతలకు హెచ్చరిక

న్యూఢిల్లీ, నవంబరు 23: పెట్రోలు అమ్మకంలో అక్రమ పద్ధతులు ననుసరించే వారిపై దేశరక్షణ నిబంధనల కింద చర్య తీసుకోవలసి వస్తుందని పెట్రోలియం—రసాయనాలవంత్రి శ్రీ డి. కె. బారువా నేడు లోక్‌సభలో చెప్పడించారు.

సావధాన రూపంపై వచ్చిన ప్రశ్నలకు సమాధానమిస్తూ వ్యక్తుల లేదా కుటుంబాల యాజమాన్యంలోవుండే పెట్రోలు బంకులలో చాలావాటిని స్వాధీనం చేసుకునే అవకాశం గురించికూడా ప్రభుత్వం పరిశీలిస్తోందని తెలియజేశారు.

శ్రీ సి. ఎల్. చంద్రాకర్ ప్రశ్నకు జవాబిస్తూ పెట్రోలు పంపులలో 25 శాతం నిమ్నకులాల, తెగల ప్రజలకు కేటాయించాలని ప్రభుత్వం ఇదివరకే నిర్ణయించిందని చెప్పారు. గత యుద్ధంలో వికలాంగులయినవారికి ఈ విషయంలో ప్రాధాన్యం ఇవ్వబడుతోందన్నారు.

ఇదిలావుండగా పెట్రోలులో కిరోసిన్‌ను కలిపే వారిపై దేశరక్షణ నిబంధనల క్రింద తీవ్రమైన చర్యలు తీసుకోవలసిందని రాష్ట్ర ప్రభుత్వాలను కేంద్రం ఆదేశించింది.

హైస్పీడ్ డీసెల్ కల్తీని నిరోధించడం కోసం దాని ధరతో కిరోసిన్ ధర సమానంగా వుండాలని కిరోసిన్ ధరను పెట్రోలియమ్ కెమికల్స్ మంత్రిత్వశాఖ పెంచింది. ఇప్పుడు పెట్రోలులో కిరోసిన్ కలుపుతున్నట్టు తెలియవచ్చింది. ఈ కొత్త సమస్యను దేశరక్షణ నిబంధనలను వినియోగించి ఎదుర్కొనడానికి ఈ శాఖ సమాయత్తమైంది.

పెట్రోలులో కిరోసిన్‌ను కలిపే వర్తకులపై వెంటనే తగు చర్య తీసుకోవలసిందని చమురు కంపెనీలనుకూడా కేంద్రం కోరింది. ఈ చర్యలను సూచించిందికూడా.

చిల్లర వ్యాపారానికి యిచ్చినమోతాదు పెట్రోలు ట్యాంకులను సీలుచెయ్యవలసిందని సూచించింది.

కాగా పెట్రోలులో కిరోసిన్ కల్తీని కనిపెట్టే మార్గాలను వినియోగార్థాలకు తెలిపేందుకు పెట్రోలియమ్ కెమికల్స్‌శాఖ ప్రచారం ప్రారంభించదలచింది.

పెట్రోలు విక్రయం నిలుపుదల ఉద్యమాన్ని నిలిపివేయడానికి మద్రాసు డీలర్ల పెట్రోలియమ్ వ్యాపారస్తుల సంఘం నిన్న సాయంకాలం యిక్కడ జరిపిన సర్వసభ్య సమావేశంలో తీర్మానించింది.

పెట్రోలు, హైస్పీడ్ డీసెల్ (హెచ్. ఎస్. డి.) విక్రయాలపై వర్తకులు కమిషన్ విషయంలో తాత్కాలిక సహాయమివ్వబడగలదని రాజ్యసభలో పెట్రోలియమ్, కెమికల్స్‌శాఖ మంత్రి హామీ యిచ్చినందువల్ల, అఖిల భారత పెట్రోలియమ్ వ్యాపారస్తుల అధ్యక్షుడు శ్రీ ఏ. ఆర్. దామోదరన్ విజ్ఞప్తి ననుసరించి ఉద్యమం నిలుపుదలకు నిర్ణయించబడింది.

తాత్కాలిక సహాయం అంత స్వల్పమే అయినా ప్రజల నీలుకోసం ఉద్యమం విరమిస్తున్నట్లు తీర్మానంలో తెలుపబడింది.

శాశ్వత ప్రాతిపదికపై న్యాయమైన కమిషన్ నిర్ణయించడం, వ్యాపారపు ఎగ్రిమెంట్‌ల స్వరూపాన్ని తీర్చి దిద్దడంవంటి తమ కోర్కెలనుకూడా పరిష్కరించవలసిందని ప్రభుత్వానికి, చమురు కంపెనీలకు పెట్రోలు విక్రేతల సంఘం విజ్ఞప్తి చేసింది.

అంతరిక్షంలో ఆరుగంటలు స్కైలాబ్ సిబ్బంది నడక

హ్యూస్టన్, నవంబరు 23: స్కైలాబ్—3 వ్యోమగాములతో ఇద్దరు నిన్న కక్ష్యలో తిరుగుతున్న తమ పరిశోధనాగారం వెలుపల అంతరిక్షంలో ఆరుగంటల ముప్పైదు నిమిషాలసేపు నడిచి అనేక పనులు సాగినూ భూమికి సంబంధించిన పరిశోధనలు సాగించే ఒక పరికరాన్ని మరమ్మతు చేశారు.

శ్రీ ఎడ్వర్డ్ జి. గిబ్సన్, శ్రీ విలియం ఆర్. పోగ్‌లకు అంతరిక్షంలో నడుస్తున్న సమయంలో అనేక చిన్న సమస్యలు, ఒక పెద్దసమస్య ఎదురైనాయి. అయినప్పటికీ నారు తాము చేయవలసిన పనులను చాలావరకు పూర్తి చేశారు. సూర్యుడిని పరిశీలించే సౌరశాస్త్రపుటలో వారు కొత్త పిల్లలను పెట్టారు. అరు ప్రయోగాలలో ఇందుకే అన్నీ అమర్చారు.

వ్యోమయాత్ర నాయకుడు శ్రీ గెరాల్డ్ పి. కార్ స్కైలాబ్‌లోనే ఉండి భూమికి సంబంధించిన పరిశోధనల పరికరాన్ని సరిగా మరమ్మతు చేసింది, తేవిటి పరీక్షించారు.

బృహస్పతి గ్రహానికి రెండేళ్ల ప్రయాణం పూర్తి చేస్తున్న పయోనీర్—10 భూమికి ఆ గ్రహం తాలూకు అందరైన వర్ణచిత్రాలను పంపడం ప్రారంభించింది.

ఇప్పుడు పయోనీర్ ఉన్నస్థానంలోనుండి బృహస్పతిగ్రహం, భూమినుండి చంద్రుడు ఎంతపెద్దదిగా కనిపిస్తాడో అంత పెద్దదిగా కనిపిస్తుంది.

విశాఖ ఉక్కు ఫ్యాక్టరీ: త్వరలో నివేదిక సిద్ధం

న్యూఢిల్లీ, నవంబరు 23: సుమారు రు. 850 కోట్లు పెట్టుబడితో నిర్మాణం కానున్న విశాఖపట్నం ఉక్కుకర్మాగారం తాలూకు వివరమయిన నివేదిక సిద్ధపరచడానికి భారత ఉక్కు విషయాలసంస్థ త్వరలో చర్యలు తీసుకోబోతున్నది. ఈ కర్మాగారానికి సుమారు 30 లక్షల టన్నుల ఉత్పాదకశక్తి వుంటుంది.

నిన్న లోక్‌సభలో శ్రీ కె. కోదండరామి రెడ్డి వేసిన ప్రశ్నకు యిచ్చిన లిఖిత సమాధానంలో ఉక్కుగనులశాఖ ఉపమంత్రి శ్రీ సుబోధ్‌హన్స్‌దా ఈ విషయం తెలియజేశారు. స్థల సేకరణ, ఇతర ఏర్పాట్ల పరిశీలన జరుగుతున్నదని ద్రవ్యాధారాల లభ్యం కానుగ అవకాశాలను బట్టి ఈ కర్మాగారం నిర్మాణం త్వరగా జరిపించడానికి చర్యలు గైకొనబడుతున్నదని పేర్కొన్నారు.

శ్రీ రెడ్డి వేసిన మరో ప్రశ్నకు సమాధానమిస్తూ ఉపమంత్రి శ్రీ సుబోధ్ ప్రసాద్ కడప జిల్లాలో అస్బెస్టస్ కాంపౌండ్స్ నిర్మాణానికి ఆంధ్రప్రదేశ్ గనులసంస్థ సంకల్పించిందని వివరాలు ఇచ్చారు. విశాఖజిల్లా గాని కొండ మైదాన ప్రాంతంలో బాక్సైట్ అన్వేషణ గురించి దర్యాప్తు హడావుడి పూర్తయిందని చెప్పడించారు. భూగర్భ విషయాల సర్వేసంస్థ వివరంగా పరిశీలన సాగించలేదని పేర్కొన్నారు. అయితే ప్రత్యక్షాలు జరిగిన మూడు ప్రాంతాలలోను 96 లక్షల 23 వేల టన్నుల బాక్సయిట్ లభించగలదని మాత్రం సూచనగా తేలిందని వివరించారు.

శ్రీ పి. నరసింహారెడ్డి ప్రశ్నకు జవాబిస్తూ ఆంధ్రప్రదేశ్‌లోని రామగిరి బంగారు గనులను తిరిగి తెరిచేపనులు సాగుతున్నవని తెలియజేశారు. త్వరలో బి శాంతం ప్రాంతంలోకూడా గనుల తాలూకు పనులు ప్రారంభంకాగలవని చెప్పారు.

శ్రీ కోండడ రామిరెడ్డికి జవాబిస్తూ వజ్రకరూరు ప్రాంతంలో పైప్‌రాక్‌లో వజ్రాలు, కృష్ణా జిల్లాలో కృష్ణానది పాడవునా గులకరాయి లభించగలవని తెలిందని చెప్పారు.

(స్వ. వి.)

కాంగ్రెస్—పాత కాంగ్రెస్ ఎన్నికల ఒప్పందం

శ్రీ కామరాజ్ వివరణ

మదరాసు, నవంబరు 23: ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధితో సంప్రతింపులు ముగించుకుని శ్రీ కె. కామరాజు ఢిల్లీ నుంచి ఇక్కడికి వచ్చారు.

పాండిచ్చేరిలోను, కోయంబత్తూరులోను జరుగనున్న ఎన్నికలలో ఉభయరాష్ట్రాల, జాతీయ ప్రయోజనాలదృష్ట్యా ఉ

గంటల పంచాంగం

ప్రమాది సం. కార్తీక బహుళ అమావాస్య 1973 నవంబరు 24 శనివారం బహుళ అమావాస్య రా. 1-25, విశాఖ సా. 2 26, వర్జ్యం సా. 6-50 ల 8 36 కు దుర్ముహూర్తం రా. 11-03 ల 12 50 కు.

పూర్వాషాఢ నక్షత్రం

1973 నవంబరు 25 ఆదివారం శుక్ల పాడ్యమి రా. 3 29, అనూరాధ సా. 4-49, వర్జ్యం రా. 11-03 ల 12 50 కు.

శివలెంక శంభుప్రసాద్
సంపాదకుడు
(1938—1972)

ఆంధ్రపత్రిక

ప్రమాదిసం. కార్తీక బహుళ అమావాస్య
శనివారం

వేగం పెంచటమా, ముంచటమా?

కేంద్రప్రభుత్వం పట్టి తమ అవిశ్వాసాన్ని ప్రకటిస్తూ కొందరు ప్రతిపక్షాల సభ్యులు లోక్‌సభలో తెచ్చిన తీర్మానం ఓడిపోవటంలో ఆశ్చర్యంలేదు. ఈ తీర్మానాన్ని బలపరుస్తూ వోట్లు వేసిన వారిసంఖ్య మొత్తం మూడువుమాత్రమే ఉండగా రెండువందల పైబడి యిరువైమంది దానికి వ్యతిరేకంగా వోట్లు వేశారు. ఒక కుడి కమ్యూనిస్టుపార్టీ తప్ప తక్కిన ప్రతిపక్షాలన్నీ అవిశ్వాస తీర్మానాన్నే బలపరిచాయి. ఇందు లోనూ ఆశ్చర్యపడవలసినది ఏమీ లేదనిపిస్తుంది. తమ పాలనా పట్ల అసంతృప్తి ప్రకటించినవారికి సమాధానం చెప్పుతూ ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరా గాంధీ కొంత చమత్కారంగా మాట్లాడారు. ఒక సభ్యుడు రాజ్యాన్ని నౌకతో పోల్చి, అది దిశ్లు వలసినంత వేగంగా వెళ్లటంలేదు అనగా ఆమె. 'నౌక వేగం హెచ్చించాలా, దానిని ముంచాలా?' అని అడిగారు. ఈ ఉపమానమే సముచితమయినదయితే నౌకని ముంచాలనుకునే వారి కోరికని బలపరిచేవారి సంఖ్య అలాత అధికంగా ఉండదని నిస్సందేహంగా చెప్పవచ్చు. అయితే, నేడు దేశంలోని ప్రజలని పీడిస్తున్న సమస్యలన్నిటిలోనూ తీవ్రమయినవి ఆర్థిక సమస్యలే. స్వాతంత్ర్యం వచ్చినప్పటినుంచీ కాంగ్రెసు పార్టీ నాయకులు దేశాభివృద్ధిని కోస్పివద్దతుల ద్వారా సాధించటానికి ప్రయత్నిస్తూనే ఉన్నారు. ఈ పద్ధతులలోని లోపాలు కొన్ని క్రమంగా బయటపడుతూ వచ్చాయి. తిరోపేర అభివృద్ధికోసం ప్రయత్నాలు జరుగుతున్నాయో వారి కష్టాలే అధికం అవుతున్నాయనవచ్చు. తీవ్రతరాధికారంలో ఉన్నవారు పాలించే ప్రజల శ్రేయస్సే ప్రధానం అన్న సిద్ధాంతాన్ని అత్యధిక సంఖ్యాకులు స్వీకరిస్తున్నారు. ఆధునిక కాలంలో ప్రపంచంలో జరిగినదంతా, జరుగుతున్నదంతా పరిశీలించి చూస్తే వీటువంటి విధానాలు ఎక్కువ ఫలితాలని ఇచ్చాయో, ఇస్తున్నాయో తెలియకపోదు. ఇతరుల అనుభవంద్వారా లాభం పొందటానికి పూనుకోవటంలో తప్పు లేదు. యథార్థాన్ని గుర్తించి, తమ ప్రచారానికి తామే బలి అయిపోకుండా, విచక్షణతోకూడిన విధానాలని అవలంబించినట్లయితే, అవిశ్వాస తీర్మానాల అవసరం అంతగా ఉండదు; పడవలని ముంచటం గురించి ప్రసక్తి రాకపోవచ్చు.

ఆందోళన సాగితే లాకౌట్: ఏర్‌లైన్స్ హెచ్చరిక

న్యూఢిల్లీ, నవంబర్ 23: భారతవిమాన సంస్థ (ఇండియన్ ఎయిర్ లైన్స్) పని వారలు త్వరలో తమ ఆందోళనను విరమించక పోయినట్లయితే "లాకౌట్" ప్రకటించేందుకు ప్రభుత్వం వెనుకాడబోదని గత రాత్రి యిక్కడ సూచనగా తెలియ వచ్చింది.

ఎయిర్‌లైన్స్ పరిస్థితి అధ్వాన్న మవడం గురించి పౌర విమానయానశాఖామంత్రి శ్రీ రాజబహదూర్ విజ్ఞప్తిని పనివారలు పాటించక పోవడం గురించి విన్న పాయంశాల యిక్కడ జరిగిన రాజకీయ వ్యవహారాల సంఘ సమావేశంలో చర్చించబడినట్లు తెలుస్తున్నది.

పనివారలు సెమ్మదిగా పని చెయ్యడము, సైరు పోజరుకావడము, పనికాలం దాటిన మీదట పని చెయ్యడానికి నిరాకరించడము కొనసాగుతున్నందువల్ల యాజమాన్యంవారు విమాన సంస్థ పనివారల సంఘానికి నోటీసులు జారీ చేశారు. సంఘంలో చేసుకొన్న కొన్ని ఒప్పందాలు రద్దు గావించబడినట్లు వాటిలో తెలుపబడింది. నవంబర్ 25 నుంచి సమ్మె చేస్తున్నట్లు, పనివారల సంఘం నోటీసు జారీచేసి వుంది.

పనివారల ప్రవర్తన వల్ల, తత్కారణంగా విమానాలు అభించకపోవడం వల్ల విన్న 28 విమానాల ప్రయాణం రద్దు చెయ్యబడింది. కొత్త పద్ధతి ప్రవేశపెట్టినప్పటినుంచి ఒక్క రోజులో ఇన్ని విమానాలు ప్రయాణం రద్దు కాలేదు. ఈ పద్ధతి కారణంగానే నవంబర్ 12 నుంచి పనివారలు ఆందోళన సాగిస్తున్నారు.

బొంబాయి నుంచి 18 విమానాల ప్రయాణం, కలకత్తా నుంచి ఏడు విమానాల ప్రయాణం, మద్రాసు నుంచి రెండు, ఢిల్లీ నుంచి ఒకటి రద్దు అయ్యాయి. మిగతా ఒకటి మొదలు మూడు గంటలవరకు ఆలస్యమైనట్లు యాజమాన్య ప్రతినిధి తరాత్రి తెలియ జేశారు.

ఒప్పందాలు రద్దు కావడానికి రెండునెలల నోటీసు అవసరమని, యాజమాన్యంవారి నోటీసులు తేగా పరిణామాలు గురించి పరిశీలిస్తున్నామని పని వారల సంఘం ఉపాధ్యక్షుడు శ్రీ ఉత్తమ్ సింగ్ తెలిపారు.

పైలట్‌ల సంఘానికి కూడా ఈవరకే మేనేజిమెంటువారు ఒప్పందం రద్దు చేస్తున్నట్లు నోటీసు యిచ్చారు.

సంబాషణలకు తాము సిద్ధమేనని, అయితే కొత్తపద్ధతి అమలులో వెనుకంజ వెయ్యడంమటుకులేదని విమాన సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ఎయిర్ చీఫ్ మార్షల్ పి. సి. లాల్ తెలియ జేశారు.

నిఘావిభాగంచే సంధ్యాలలో రు. 24 వేల ధాన్యం స్వాధీనం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, నవంబరు 23: రాష్ట్ర నిఘా విభాగం సిబ్బంది 19 వ తేదీన కర్నూలుజిల్లా సంధ్యలలో శ్రీ బల్లారి సుబ్బారాయుడు పెట్టికి చెందిన రవాణా గోదామ్‌పై దాడిజరిపి 106 బస్తాల కందులు, 18 బస్తాల రాగి, 74 బస్తాల పప్పులు, స్వాధీనం చేసి కొన్నారు. వీటి మొత్తం విలువ రు. 24,112. శ్రీ సుబ్బారాయుడుపెట్టిని ఆయన గుమాస్తా శ్రీ మగ్‌బుల్‌షాలను అరెస్టు చేశారు. సంధ్యాల 1 వ టౌన్ పోలీస్‌స్టేషనులో కేసు నమోదు చేశారు.

ఇదే రోజున నిఘా విభాగం అదిలాబాద్ జిల్లా బెల్లాలో భారత్ కాటన్ ఇండస్ట్రీస్‌పై హఠాత్తుగా దాడిజరిపింది. ఒక పెట్టెలోనియందువిరుద్ధంగా పిల్వదేసిన 185 బస్తాల పిపెంటును వారు స్వాధీనం చేసుకొన్నారు. ఈ కంపెనీ మేనేజరు శ్రీ భగవాన్ దాస్‌ను అరెస్టు చేసి బెల్లా పోలీస్ స్టేషనులో కేసు నమోదు చేశారు.

నిఘావిభాగం 10 వ తేదీన మహబూబ్‌నగర్‌జిల్లా వనపర్తిలో జరిపిన దాడులలో ఇద్దరు వ్యాపారులనుండి 160 బస్తాల ధాన్యం, 33 బస్తాల బియ్యం స్వాధీనం చేసుకొన్నారు. వాటి ఖరీదు రు. 13000. ఈ ఇద్దరు వ్యాపారులను అరెస్టుచేసి వనపర్తి పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేశారు.

అదేరోజు ఏలూరులోని శ్రీ వెంకట కనకదుర్గా జనరల్ స్టోర్స్‌పై జరిపిన దాడిలో రూ 5వేలు విలువ చేసే 25 క్వింటాళ్ల ఆహార ధాన్యాలను నిఘావిభాగం స్వాధీనం చేసికొన్నది. కొట్టు యజమాని శ్రీ అచ్యుత విశ్వేశ్వరరావును అరెస్టు చేశారు.

పెట్రోలు పంపు కార్యాలయాల సోదా: రూ 10లక్షలు స్వాధీనం

మీరట్, నవంబర్ 23: మీరట్‌లో అనేక పెట్రోలు పంపులు నిర్వహిస్తున్న ఒక సంస్థ భాగస్వాములు యిళ్లను, కార్యాలయాలను రాబడిపన్ను అధికారులు నిన్న సోదా చేసి లెక్కలో చూపబడని నగదు, నగలు—పదిలక్షల రూపాయలు విలువచేసేవి—పట్టుకొన్నారు.

కాన్పూర్ రాబడి పన్నుశాఖ కమిషనర్ వాయుకత్తంలోనే ఈ దాడులు జరిగాయి.

ఉపాధ్యాయుల సమస్యల సత్వర పరిష్కారం కోసం రాష్ట్ర వ్యాప్త ఉద్యమం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, నవంబరు 22: ఆంధ్రప్రదేశ్‌లో కొన్ని సంవత్సరాలుగా అపరిష్కృతంగా వున్నవి ఉపాధ్యాయుల సమస్యల సత్వర పరిష్కారంకోసం త్వరలోనే రాష్ట్ర వ్యాప్త ఉద్యమం ప్రారంభించడానికి ఉపాధ్యాయులంతా శీఘ్రంగా సమాయత్తం కావాలని శాసనమండలిలో ఉపాధ్యాయ వర్గ సభ్యులైన శ్రీ వి. ఏ. రామారావారి, శ్రీ పి. రామబ్రహ్మం నే డిక్కడ విజ్ఞప్తి చేశారు.

ఈ ఉద్యమప్రారంభానికి ముందుగా మంత్రులూ తాము ఢిల్లీలో కేంద్ర నాయకులను కలుసుకొని తమ సమస్యల సామరస్య పూర్వక పరిష్కారంకోసం ఇంకొక ప్రయత్నం జరుపుతామని వారు పత్రికా ప్రతినిధుల సమావేశంలో మాట్లాడుతూ చెప్పారు.

ఈ ఉపాధ్యాయవర్గ నాయకులు లిరుపురూ రాష్ట్రంలో రాష్ట్రపతిపాలనలో విద్యారంగం పట్ల గవర్నరు సలహాదారులు అవలంబించిన వైఖరిని అతి నిశితంగా విమర్శించారు. 1947 లో తెలంగాణా ఉపాధ్యాయులకు ఇవ్వబడిన పూర్వపు హైదరాబాద్ ప్రభుత్వ వేతనాలను, ఇతర వేతనాలను పరిరక్షించవలసి వుంటే ఈ మాసారంభంలో సంహదారులు ప్రభుత్వం అట్టి మార్పు చేయడం ప్రభుత్వ విధానంకాదని నిర్దాక్షిణ్యంగా తోసివేయడం జరిగిందన్నారు.

అనేక పాఠశాలలు, కళాశాలల్లో తగినందరు ఉపాధ్యాయులు, బోధనా సామగ్రి లేక మూలుగుతున్నాయి. ఇందుకు తోడుగా క్రొత్త నియామకాలు జరగరాదంటూ ప్రభుత్వం ఇటీవల కాలంలో తీసుకున్న నిర్ణయంతో సమస్య మరింత తీవ్రమైంది. పాఠశాలలకు, కళాశాలకు బోధనా నిధులు ప్రభుత్వం ఇవ్వడంలో జరుగుతున్న అసామాన్యమైన జాప్యంతో వేలాది ఉపాధ్యాయ కుటుంబాలు రోజులు గడవక విస్తృతపు బ్రతుకులు బ్రతుకుతున్నాయి. ఇక పురపాలక సంఘాల ఉపాధ్యాయుల బాధలు చెప్పనలవికాదు. పోతే విశ్వ విద్యాలయాలను ప్రభుత్వం ఎంత అలక్ష్యంతో చూస్తున్నదో అందరికీ తెలుసు. ఉస్మానియా విశ్వ విద్యాలయం బ్లాక్ గ్రాంటు పెంచాలన్న ప్రతిపాదనను ప్రభుత్వం వదులుకున్నట్లు, ఇటీవలే వార్తలు వచ్చాయి. ప్రణాళికా పథకాలక్రింద వందల కొలదిగావున్న తాత్కాలిక ఉపాధ్యాయుల ఉద్యోగాల పదవీ కాలములను ఎప్పుడో అధికారులు తమకు చిత్తం వచ్చినప్పుడు ముందు నాలుగు నెలల కొకసారి పొడిగిస్తూ వారి జీవితాలతో చలగాటం ఆడుతున్నారు. కనీసం మూడవ ప్రణాళికలో సృష్టించిన ఈ రకం ఉద్యోగాల నైనా శాశ్వతం చేయవలసింది. కాని చెయ్యరు. శ్రీ సరీన్ చిదో సాధిస్తున్నానని ప్రచారం చేస్తూ వుంటారు. అదంతా ఒక భ్రమ మాత్రమేనని ప్రజల గుర్తించాలి. నిజానికి విద్యా విషయకంగా చూస్తే రాష్ట్ర ప్రజలకు రాష్ట్ర పతి పాలన ఒక శాపంగా దాపురించిందని చెప్పకతప్పదు" అని శ్రీ రామవాచారి, శ్రీ రామబ్రహ్మం దుయ్యబట్టారు.

1972 సెప్టెంబరు మాసంలో ఉభయ శాసన సభలలో అప్పటి ముఖ్యమంత్రి, విద్యా మంత్రి ప్రభుత్వేతర ఉపాధ్యాయులకు 1973 ఏప్రిల్‌నుంచి ఉదార పించను పథకము వర్తింపజేస్తామని ప్రభుత్వ నిర్ణయాన్ని ప్రకటించగా శ్రీ సరీన్ ప్రభుత్వం, సరిగా సంవత్సర కాలం తరువాత గడచిన సెప్టెంబరు నెలలో ఒక ప్రకటన చేస్తూ, 1974 ఏప్రిల్‌నుంచి ఈ పథకం అమలు చేస్తామని చెప్పడం ఆశ్చర్యకరమని వారన్నారు. క్షణ పాందిన పట్టభద్రుల కొరకు 3421 సెలెక్షన్ గ్రేడు ఉద్యోగాలు, సెకండరీ గ్రేడు ఉపాధ్యాయులకు 14156 సెలెక్షన్ గ్రేడు ఉద్యోగాలు సృష్టిస్తామని తమ పూర్వ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని కూడా సలహాదారుల ప్రభుత్వం తోసివేసిందని చెబుతూ, ఒక ప్రజా ప్రభుత్వం ఒకసారి చేసిన, శాసనసభలలో ప్రకటించిన నిర్ణయాలను తాత్కాలికంగా వుంటే సలహాదారుల ప్రభుత్వం తిరుగులేనిదంటూ ప్రజాస్వామ్యంలో అత్యంత శోచనీయమైన విషయమని శ్రీ రామవాచారి చెప్పారు. దాదాపు 150 ఏకోపాధ్యాయ పాఠశాలలో ఉపాధ్యాయులే లేకపోవడం విద్యారంగం అంటే ప్రభుత్వానికి ఎంత హాస్యాస్పదముగా వున్నదో అర్థం అవుతున్నదని శ్రీ రామబ్రహ్మం అన్నారు. ఇవి గాక, ఒకటవ గ్రేడు భాషా పండితులకు, ఎలిమెంటరీ గ్రేడు ఉపాధ్యాయులకు సెలెక్షన్ గ్రేడు ఇవ్వడం, కళాశాల అధ్యాపకుల ఉద్యోగాలను క్రమబద్ధం చేయడం, హిందీ పండితుల ఉద్యోగాల ఏర్పాటువంటి సమస్యలెన్నో వున్నవనీ, ఉపాధ్యాయులంతా వాటిపట్ల ప్రభుత్వ ఉదాసీనతను ఐకమత్యముగా ఎదుర్కొనసిద్ధంగావాలని వారు కోరారు.

పెట్రోలు కొనుగోలు బంద్ వుద్యమం నిలుపుదల

మద్రాసు, నవంబరు 22: అఖిల భారత పెట్రోలు వర్తకుల సంఘం సమాజ్ఞ ప్రకారం ఖరీదిన 'పెట్రోలు కొనుగోలు నిలుపుదల' ఉద్యమమును ఆపివేయవలసిందిగా సమాజ్ఞ అధ్యక్షుడు శ్రీ ఎ. ఆర్. దామోదరన్ దేశంలోని పెట్రోలు వర్తక సంఘాలకు విజ్ఞప్తి చేశారు.

హైస్పీడు డీసెలు, పెట్రోలును విక్రయ కమిషన్‌ను హెచ్చిస్తూ కేంద్ర పెట్రోలియం కమిటల్ మంత్రి ప్రకటన దృష్ట్యా ఉద్యమాన్ని నిలుపు చేస్తున్నట్లు సత్రికా ప్రతినిధుల గోష్ఠిలో శ్రీ దామోదరన్ చెప్పారు.

అధ్యక్షుని హోదాలో తాము ప్రకటించిన నిర్ణయాన్ని భువనేశ్వరమునకు నవంబరు 30 న కలకత్తాలో ఫెడరేషన్ కార్యవర్గం సమావేశం అవుతుందని శ్రీ దామోదరన్ చెప్పారు.

వస్త్రాలు, జవుళి యంత్రాలపై సెస్సు

న్యూఢిల్లీ, నవంబరు 22: విలువనుబట్టి వస్త్రాలు, జవుళి మిల్లులపై ఒకటిశాతము సెస్సు విధించే అధికారాన్ని ప్రభుత్వానికి ఇచ్చే కాన్‌స్టిటుయంట్ (సవరణ) బిల్లును నేడు పార్లమెంటు ఆమోదించింది.

చేనేత మగ్గాల, మర మగ్గాలఉత్పత్తి సెస్సు నుండి మినహాయించబడుతుంది.

రాజ్య సభలో బిల్లుపై జరిగిన చర్చకు సమాధానము ఇస్తూ లెవీద్వారా వచ్చే నిధులు దేశంలో వాడే వస్త్రాలు, విదేశీ మార్కెటులకు పంపే వస్త్రాల నాణ్యతను అభివృద్ధి చేయుటకు వినియోగించబడుతుందని మంత్రి శ్రీ డి. సి. చటోపాధ్యాయ చెప్పారు. సెస్సు వాడకం దారుపై పడకుండా ప్రభుత్వం కటుదిట్టాలుచేయగలదని మంత్రి హామీఇచ్చారు.

హింద్ సైకిల్సు విభాగాల స్వాధీనం

దర్యాప్తు సంఘం సిఫార్సు

న్యూఢిల్లీ, నవంబరు 22: బొంబాయి, ఘజియాబాద్‌లలో హింద్ సైకిల్స్ లిమిటెడ్‌వారి విభాగాలను స్వాధీనం చేసుకోవలసిందిగా ప్రభుత్వం విధుమించిన దర్యాప్తు సంఘం సిఫార్సుచేసింది.

పారిశ్రామికాభివృద్ధి ఉపమంత్రి నేడు రాజ్యసభలో ఈ విషయం తెలియజేస్తూ దర్యాప్తు సంఘం నివేదిక నవంబరు 19 న అందాయనీ నిర్ణయానికి వచ్చేముందు ప్రభుత్వం వారిని పరిశీలిస్తోందని ఉపమంత్రి శ్రీ ప్రణబ్‌కుమార్ ముఖర్జీ చెప్పారు

దీనిని స్వాధీనం చేసుకొనుటకు ప్రభుత్వానికి అవరోధం విమోలేదని, వాస్తవానికి మహారాష్ట్ర ప్రభుత్వం బొంబాయిలోని యానిల్‌నా స్వాధీనం చేసుకొనగోరుతున్నదని ఉపమంత్రి అన్నారు.

పేపుల కుంభకోణం: నిక్సన్‌కు కొత్త శిరోముఖం

అదనపు ద్రవ్యాధారాల సమకూర్పులో 88 కోట్లు లోటు

న్యూఢిల్లీ, నవంబరు 22: రాష్ట్రీయ చతుర్థ ప్రణాళికా కాలంలో అదనపు ద్రవ్యాధారాలు రు. 1010 కోట్లు మేరకు సమకూర్చగలిగాయి. అయితే ఇంకా రు. 88 కోట్లు మేరకు సమకూర్చవలసివున్నది.

ప్రణాళికాశాఖ సహాయమంత్రి శ్రీ మోహన్ ధారియా నేడు లోక్‌సభ ఎదుట ఉంచిన, ఒక ప్రకటన పత్రంలో ఈ విషయం వెల్లడించారు. శ్రీ ఎం. కె. మోహతా కిచ్చిన లిఖిత పూర్వక సమాధానంగా చేసిన ఈ ప్రకటనలో రాష్ట్రాలవారీగా వివరాలను కూడా పొందుపరచారు. భూమిశిస్తునుంచి గిట్టుబాటుగాని కమతాల మినహాయింపు అడపా దడపా వ్యక్తి పీ భత్యాలు, శాంతి భద్రతలకు భంగం కలిగిన పరిస్థితులు మొదలయిన కారణాలు మూలాన కొన్ని రాష్ట్రాలు తక్కువగా సమకూర్చడం జరిగిందని శ్రీ ధారియా వివరించారు.

తమిళనాడు రు. 85 కోట్లు సమకూర్చు కోవలసివుండగా దానినిమించి రు. 74 కోట్లు సమకూర్చగలిగింది. ఆంధ్రప్రదేశ్ రు. 47 కోట్లు తక్కువగా సమకూర్చింది. కర్నాటక, ఒరిస్సా రాష్ట్రాలు కూడా లక్ష్యాన్నిమించి సమకూర్చగలిగాయి.

కేరళ ముఖ్యమంత్రి అనారోగ్యం

త్రివేంద్రం, నవంబరు 23: కేరళ ముఖ్యమంత్రి శ్రీ సి. అచ్యుతమేనన్‌కు కొంచెం సుస్థిరతేసింది.

ఆయనను పరీక్షించిన వైద్యులు డా. కె. ఎస్. పాయి, డా. చంద్రశేఖర్ ఆయనను 10 రోజులు విశ్రాంతి తీసుకోవలసిందిగా సలహా ఇచ్చారు.

ఈ పదిరోజులలో ముఖ్యమంత్రి పాల్గొనవలసిన కార్యక్రమాలన్నీ రద్దుచేయడం జరిగింది.

తుంబా రాకెట్ కేంద్రానికి సముద్రపు కోత ప్రమాదం

(త్రివేంద్రం, నవంబరు 23: తుంబా రాకెట్ ప్రయోగ కేంద్రానికి సముద్రపు కోత ప్రమాదముందని భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ అధ్యక్షుడు ప్రొ. ఎస్. ధావన్ వెల్లడించారు.

తుంబాలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ, యీ సముద్రపు కోత సంవత్సరానికి ఎన్ని మీటర్ల వర్యలు తీసుకోవలసి వున్నదని, ప్రమాద ప్రాంతంలోకి బైస్తే వడలు రాకుండా నాచెందకు గత ఏడాది సముద్రంలో కొంతదూరాన అడ్డుగా వేసిన నాలుగు స్తంభాల పెద్ద కాంక్రీటు దిమ్మలు కూడా అలల తాకిడికి పూర్తిగా నీట మునిగిపోయాయని: యిప్పుడు బలమైన అడ్డుగోడలు నిర్మించడం అవసరమని ఆయన అన్నారు.

తుంబా రాకెట్ ప్రయోగ కేంద్రంలో కనిపెట్టిన "సైబర్‌నెట్స్ టెక్నాలజీ"ని వినియోగించుకునేందుకు భారత అంతరిక్ష పరిశోధనాసంస్థ వట్టి యూర్కావులో చాలా బలమైన (లిన్‌ఫోర్‌మ్యు) ప్లాస్టిక్‌సామగ్రి కర్మాగారమును నెలకొల్పుతున్నదని, యీ కర్మాగారంలో వచ్చే ఏడాది పాక్షికంకా ఉత్పత్తి కార్యక్రమం ప్రారంభమవుతుందని, దదేండ్లలో పూర్తి స్థాయితో పనిచేసే యీ కర్మాగారంలో 400 మందికి ఉద్యోగాలు లభిస్తాయని, డిప్లమా స్థాయిలో సాంకేతికులకు శిక్షణ యివ్వడం జరుగుతుందని ఆయన చెప్పారు. అంతరిక్ష కార్యక్రమాలలో అవసర మయ్యే సామగ్రి యీ ఫ్యాక్టరీలో ఉత్పత్తి చేయడం జరుగుతుందని, ఫ్యాక్టరీకి 35 ఎకరాల స్థలాన్ని రాష్ట్ర ప్రభుత్వం కేటాయించిందని అన్నారు.

ఉపగ్రహాంద్వారా టి. వి. ప్రసారాలు ప్రయోగాత్మకంగా వచ్చేఏడాది ప్రారంభ మవుతాయని, ఆంధ్రప్రదేశ్, రాజస్థాన్, కర్నాటక, ఒరిస్సా, మధ్యప్రదేశ్, బీహార్‌రాష్ట్రాలలోని 5 వేల గ్రామాలలో టి. వి. సెట్లు ఏర్పాటుచేయడం జరుగుతుందని ప్రొ. ధావన్ చెప్పారు.

త్రివేంద్రం శివారునుంచి తుంబాకేంద్రానికి వేసిన రోడ్డుకు డా విక్రంశారాభాయ్ పేరు పెట్టేందుకు రాష్ట్రప్రభుత్వం నిర్ణయించిందని ఆయన తెలియజేశారు.

కళాఖండాల భద్రతకు శాసనం: శ్రీ దీక్షిత్ సూచన

న్యూఢిల్లీ, నవంబరు 22: అరిదైన కళాఖండాలను భద్రంగా వుంచేందుకు వీలుగా శాసనము చేయబడవచ్చునని దేశీయాంగ మంత్రి శ్రీ ఉమాశంకర్ దీక్షిత్ నేడు రాజ్యసభలో సూచించారు.

శ్రీ యశ్‌పాల్ కపూర్ తదితరులకు సమాధానమిస్తూ, అరిదైన ప్రాచీన వస్తువులు, కళాఖండాలను పేర్కొంటి కొన్ని మ్యూజియములలో లేదా విద్యా సంస్థలలో భద్రంగా ఉంచాలని యిటీవల వ్రధాని సూచించివున్నారని, యిందుకు సంబంధించిన చట్టము అమలులోకి వస్తే ప్రభుత్వము యీ విషయమై ఏదో ఒక విధమైన చర్య తీసుకోగలుగుతుందని, అయితే కొన్ని దేవాలయాలలో చాలా విలువైన కళాఖండాలు వున్నాయని వాటిని తీసుకోవడం చాలా కష్టమని శ్రీ దీక్షిత్ చెప్పారు.

శ్రీ తిల్మాయే ఎల్లాలప్పకు సమాధానమిస్తూ, శివపురం నటరాజ విగ్రహం చాలా చేతులు మారి అమెరికా చేరిందని, ఆ విగ్రహాన్ని వెనక్కు తెప్పించేందుకు ప్రభుత్వము సంప్రతింపులు జరుపుతున్నదని, లేఖలు ప్రాసన్నదని, అయితే యీ విగ్రహం విషయమై యిదమిత్థంగా చెప్పే స్థితిలో లేమని శ్రీ దీక్షిత్ చెప్పారు.

అంతకుముందు దేశీయాంగశాఖ ఉపమంత్రి శ్రీ మోహిన్ 1972—73 సంవత్సరాలలో దేశంలోని వివిధ ప్రాంతాల నుండి మొత్తం 1873 విగ్రహాలు దొంగిలించబడినవని, ఏటిలో 505 విగ్రహాలను తిరిగి స్వాధీనం చేసుకోవడం జరిగిందని చెప్పారు.

జర్నలిస్టులకు వేతన సంఘం:

ఐ. ఎన్. ఎస్. వైముఖ్యం

న్యూఢిల్లీ, నవంబరు 23 వృత్తికారులకు మూడవ వేతనమండలి నియామకం ప్రతిపాదనను భారతీయ మరియు ప్రాచ్యభాషా వార్తాపత్రికల యజమానుల సంఘం వ్యతిరేకించింది

కార్మిక ఉపమంత్రి శ్రీ బలగోవిందవర్మ నిన్న లోక్‌సభలో శ్రీ మద్ది సుదర్శనంకు ఈ విషయం తెలియజేశారు. ఐ ఇ ఎస్ ఎస్. ఇలా వృత్తిరేకించడానికి గల కారణాలను కూడా వివరించారు.

ప్రతి చిన్న వార్తాపత్రిక ఈ వేతనమండలి నియామకానికి సమ్ముఖంగా లేఖలు వ్రాయడం చేసింది, ఈ సంఘం సభ్యులు 262 మంది. వారిలో 188 మంది చిన్న, మధ్యతరహా పత్రికల యజమానులు

ఇప్పటికి వేసిన రెండు వేతన సంఘాల వలన వర్కింగ్ జర్నలిస్టులు ప్రయోజనాలు పొందివున్నారని, వేతనాల స్కేళ్లు వివిధోద్యోగాల ధరల అభివృద్ధితో సమాంతరంగా మార్చికతో ముడిపెట్టి బడినవని, ఉత్పత్తి ఖర్చులు వగైరా పెరుగుతున్న యజమానులకు ఏ విధంగాను సహాయం అందజేయ బడలేదని ఈ సంఘం వాదించినట్లు శ్రీ వర్మ చెప్పారు.

ఎక్కువ లాభాలు ఆర్జించిన పత్రికలలో పరస్పరం సంప్రతింపులు జరుపుకుని బోనస్ చెల్లింపే పద్ధతి ద్వారా ఆ లాభాలను పంచివేసుకోవచ్చునని సంఘం సూచించినట్లు చెప్పారు.

నాన్‌జర్నలిస్టులు తమ వేతన మండలి ఆశ్చర్యపడిన చెప్పివున్నారని కనుక 75 శాతం సిబ్బంది దీనివల్ల అసక్తి చూపలేదని కనుక మొత్తం అదనపుభారం లెక్కగట్టడం సాధ్యం గాదని సంఘం ఒక ఆధారం చూపినట్లు మంత్రి వివరించారు వేతన మండలుల నియామకం అనేది పరిశీలనకు అన్యవ్యవస్థగాను, క్రమశిక్షణా రహితంగాను వున్నదనే జరగాలని సంఘం వాదించినదని వెల్లడించారు. సైగా దిగువతి న్యూస్‌ప్రింటుపై అదనపు పన్ను, కస్టమ్సు సుంకం పెంపుదల మొదలగు కారణాలు కూడా చూపించినట్లు చెప్పారు.

మాఊరి సమస్య

పెరుగు కరువు

(10రూ. లు. బహుమతి పొందిన లేఖ)

రెండువేలు జనాభావున్న ఈ వూరిలో పెరుగు దొరకటంలేదు. అది దొరికేటట్లు ఏ మహానుభావుడైనా పుణ్యం కట్టుకొంటే బాగుండును.

ఎ. పార్థసారథి, సండూరు. వయా అప్పికట్ల, బాపట్ల, తాలూకా, గుంటూరు జిల్లా.

కట్టింది కట్టినట్లే శిథిలం

మా వూరిలో రెండు సంవత్సరాల క్రితం ఒక హెల్త్ ఆఫీసు కట్టారు. కాని అది ప్రారంభోత్సవం అయినా కాకుండా కట్టింది కట్టినట్లే శిథిలమై పోయింది.

వెలమల లక్ష్మీనాయుడు, కోమటిపల్లి, బాపట్ల తాలూకా, గుంటూరు జిల్లా.

జర్నలిస్టులకు వేతన సంఘం:

ఐ. ఎన్. ఎస్. వైముఖ్యం

న్యూఢిల్లీ, నవంబరు 23 వృత్తికారులకు మూడవ వేతనమండలి నియామకం ప్రతిపాదనను అయినా భారతీయ మరియు ప్రాచ్యభాషా వార్తాపత్రికల యజమానుల సంఘం వ్యతిరేకించింది

కార్మిక ఉపమంత్రి శ్రీ బలగోవిందవర్మ నిన్న లోక్‌సభలో శ్రీ మద్ది సుదర్శనంకు ఈ విషయం తెలియజేశారు. ఐ ఇ ఎస్ ఎస్. ఇలా వృత్తిరేకించడానికి గల కారణాలను కూడా వివరించారు.

ప్రతి చిన్న వార్తాపత్రిక ఈ వేతనమండలి నియామకానికి సమ్ముఖంగా లేఖలు వ్రాయడం చేసింది, ఈ సంఘం సభ్యులు 262 మంది. వారిలో 188 మంది చిన్న, మధ్యతరహా పత్రికల యజమానులు

ఇప్పటికి వేసిన రెండు వేతన సంఘాల వలన వర్కింగ్ జర్నలిస్టులు ప్రయోజనాలు పొందివున్నారని, వేతనాల స్కేళ్లు వివిధోద్యోగాల ధరల అభివృద్ధితో సమాంతరంగా మార్చికతో ముడిపెట్టి బడినవని, ఉత్పత్తి ఖర్చులు వగైరా పెరుగుతున్న యజమానులకు ఏ విధంగాను సహాయం అందజేయ బడలేదని ఈ సంఘం వాదించినట్లు శ్రీ వర్మ చెప్పారు.

ఎక్కువ లాభాలు ఆర్జించిన పత్రికలలో పరస్పరం సంప్రతింపులు జరుపుకుని బోనస్ చెల్లింపే పద్ధతి ద్వారా ఆ లాభాలను పంచివేసుకోవచ్చునని సంఘం సూచించినట్లు చెప్పారు.

నాన్‌జర్నలిస్టులు తమ వేతన మండలి అభ్యర్థిచేత చెప్పివున్నారని కనుక 75 శాతం సిబ్బంది దీనివల్ల ఆసక్తి చూపలేదని కనుక మొత్తం అదనపుభారం లెక్కగట్టడం సాధ్యం గాదని సంఘం ఒక ఆధారం చూపినట్లు మంత్రి వివరించారు వేతన మండలుల నియామకం అనేది పరిశీలనకు అన్యవ్యవస్థగాను, క్రమశిక్షణా రహితంగాను వున్నదనే జరగాలని సంఘం వాదించినదని వెల్లడించారు. సైగా దిగువతి న్యూస్‌ప్రింటుపై అదనపు పన్ను, కస్టమ్సు సుంకం పెంపుదల మొదలగు కారణాలు కూడా చూపించినట్లు చెప్పారు.

తిరుమల, నవంబరు 22: తిరుపతి ఐ.ఎస్.మహాలో యీనెల 25వ తేదీ ఉదయం 10గంటలకు స్వాతంత్ర్యయోధుల దినోత్సవం జరుపుతారు.

సుందరకాండ

యామిజాల పద్మనాభస్వామి

42 వ సర్గ

తతః పక్షినిపాదేన
వృక్షభంగస్వనేన చ
బభూవుస్త్రాసన సంభ్రాంతా
స్సర్వే లంకా నివాసినః 1

ఆకాశ పవన ధ్వనంవల్ల, ఆ వనంలోఉండే వక్షులు బెదిరి బెదిరి ఎడతెరిపిలేక కూస్తూ ఎగిరిపోతూన్నాయి. చెట్ల పెళపెళ ధ్వనులతో దిక్కులు పిక్కటిల్లాయి. ఆ ధ్వనులకు లంకావాసులు భయభ్రాంతులై పోయారు.

విద్రుతాశ్చ భయత్రస్తా
వినేదుర్మృగపక్షిణః
రక్షసాం చ నిమిత్తాని
క్రూరాణి ప్రతిపేదిరే 2

జంతువులు మందలు మందలుగా

ESTD.1921
P.S తాండూరు
తాండూరు - 100% స్వదేశీ టర్పెంటైన్
లారీలకు, బస్సులకు, పడవలకు, ఫ్యాక్టరీలకు, జీపుకాబలనివ్వబడ్డవి
సమపాళులు సూర్యనారాయణారావు అండ్ సన్స్
ఫోన్ నెం.135 సామర్లకోట తూగోజిల్లా.

ఆంధ్రప్రదేశ్ స్టేట్ కో-ఆపరేటివ్ యూనియన్ లి., హైదరాబాద్.

ప్రకటన

